ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.05.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పి, అభివృద్ధిని ప్రధాన స్రవంతితో అనుసంధానించడానికి - ప్రభుత్వం కట్టుబడి ఉందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు శ్రీనగర్ చేరుకుని అక్కడ సైనికులతో మాట్లాడారు.
3. తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి.
4. బలూచిస్థాన్ జాతీయవాద నాయకులు - పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు.

---------------------

**MORN. PM-NAXALISM**

నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి ఆ ప్రాంతాల్లో అభివృద్ధిని ప్రధాన స్రవంతితో అనుసంధానించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ తర్వాత, నిన్న రాత్రి - కేంద్ర హోంమంత్రి అమిత్ షా సామాజిక మాద్యమంలో పెట్టిన పోస్ట్ ను ఉటంకిస్తూ మోదీ... భద్రతా దళాల

విజయం - నక్సలిజాన్ని నిర్మూలించే దిశగా పయనిస్తోందని అన్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట కొండలలో భద్రతా దళాలు నక్సలిజంపై నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారని అమిత్ షా చెప్పారు. వచ్చే ఏడాది మార్చి నాటికి - భారతదేశాన్ని నక్సల్ రహితంగా చేయాలనే సంకల్పంలో, ఈ ఆపరేషన్ ఒక చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. ఈ అతిపెద్ద నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌ను భద్రతా దళాలు కేవలం 21 రోజుల్లోనే విజయవంతంగా పూర్తి చేశాయని, CRPF, ప్రత్యేక టాస్క్ ఫోర్స్, DRG జవాన్లు - నక్సల్స్‌ను అసమానమైన ధైర్య సాహసాలతో ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా తెలిపారు.

**NSD**

------------------------------

**REV. RAJNATH- J&K VISIT**

జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు శ్రీనగర్ చేరుకుని అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ నెల 7వ తేదీన ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితిని మంత్రి సమీక్షిస్తారు. శ్రీనగర్‌లోని ఆర్మీ 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శిస్తున్న సందర్భంగా, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జరిగిన పరిణామాల గురించి సైనికాధికారులు వివరిస్తారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు రక్షణ మంత్రి సైనికులతో సంభాషించి, వారిని అభినందిస్తారు.

**NSD**

-----------------------------

**DAVID VANCE**

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ – ఒక నిర్ణయాత్మక సైనిక విజయం అని అంతర్జాతీయ నిపుణులు ప్రశంసిస్తున్నారు. బ్రిటన్ రాజకీయ వ్యాఖ్యాత రచయిత డేవిడ్ వాన్స్ ఈ ఆపరేషన్ సిందూర్ కు తమ మద్దతు ప్రకటిస్తూ... భారత్ ఎంతో కాలంగా సహనం వహించి, చివరికి అత్యవసరంగా ఈ చర్య చేపట్టిందని అన్నారు. పాకిస్తాన్ - ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశమని, 2018లో ఐక్యరాజ్యసమితి లో తాను చేసిన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు.

**-------- బైట్ డివిడ్ వ్యాన్స్ --------**

**NSD**

-----------------------------

## J&k encounter

జమ్ము కాశ్మీర్ లోనే పుల్వామా జిల్లా అవంతిపురలోని నాదేర్ ప్రాంతంలో ఉగ్రవాదులు భద్రత దళాల మధ్య ఈ ఉదయం నుంచి ఎదుర్కోల్పులు జరుగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఇతర భద్రత సంస్థలు ఇందులో పాల్గొన్నాయని ఒక పోలీస్ అధికార ప్రతినిధి సామాజిక మాధ్యమం వేదికగా తెలిపారు.

**NSD**

-----------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**సరస్వతీ పుష్కరాలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి. తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామిజీ పుష్కరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణి సంగమం వద్ద కుటుంబ సమేతంగా పుష్కర స్నానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న భక్తులు పవిత్ర స్నానాలు చేసి కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుంటున్నారు. అందుకు అనుగుణంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**పెద్దపల్లి, పీటీసీ**

----------------------------------

**BALOCHISTAN - INDEPNDENCE**

బలూచిస్థాన్ జాతీయవాద నాయకులు - పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. దశాబ్దాల హింస, బలవంతపు అదృశ్యాలు ఈ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఈ ప్రాంతంలో యధేచ్ఛగా జరిగాయని వారు అన్నారు. కాగా, రిపబ్లిక్ ఆఫ్ బలూచిస్థాన్ - బలూచిస్థాన్ ప్రతిపాదిత జాతీయ జెండా, స్వతంత్ర బలూచి రాష్ట్ర చిత్ర పటాలతో అన్ని సామాజిక వేదికలపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్ ఆక్రమిత బలూచిస్థాన్ లో ప్రజలు

వీధుల్లోకి వచ్చి, సామూహిక నిరసనలతో, స్వాతంత్ర్యం కోసం తమ డిమాండ్‌ను వ్యక్తం చేశారని, "బలూచిస్థాన్ పాకిస్తాన్ కాదని ప్రకటించారని ప్రముఖ బలూచిస్థాన్ కార్యకర్త, రచయిత మీర్ యార్ బలూచ్ అన్నారు. అంతర్జాతీయ సమాజం, ఐక్యరాజ్యసమితి "డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ బలూచిస్థాన్"ను గుర్తించాలని సామాజిక మాధ్యమ పోస్ట్ లో - మీర్ యార్ బలూచ్ కోరారు.

**NSD**

-----------------------------

**IMD- WEATHER**

రానున్న 2-3 రోజుల్లో దేశంలోని తూర్పు, పశ్చిమ, మధ్య, ఈశాన్య ప్రాంతాలలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, రాజస్థాన్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, అండమాన్ నికోబార్ దీవులలో ఈ నెల 17 వరకు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కర్ణాటక, కేరళ, అండమాన్, నికోబార్ దీవులు, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాబోయే 2 రోజుల్లో వర్షాలు కురుస్తాయని, అలాగే - ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో వేడి గాలులు వీస్తాయని పేర్కొంది. ఈరోజు పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో, రేపు - బీహార్, ఒడిశాలో తేమతో కూడిన వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-----------------------------

**మిస్ వరల్డ్**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆఫ్రికా దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు ఈరోజు పర్యటించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 25 మంది జిల్లాలోని భూదాన్ పోచంపల్లి లో ఏర్పాటుచేసిన ఇండో వెస్ట్రన్ ఇక్కత్ వస్త్రాల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. ఈ స్టాళ్ళలో పుట్టపాక తేలియా రుమాల్, సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల, నారాయణపేట వస్త్రాలను ప్రదర్శిస్తారు. అలాగే కరేబియన్ దీవులకు చెందిన పది మంది మిస్ వరల్డ్ పోటీ దారులు హైదరాబాద్ నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకుంటారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుంటారు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శనాలతో పాటు జోడు సేవలన్నింటిని రద్దు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటరావు ప్రకటించారు. మిస్ వరల్డ్ పోటీదారుల రాక కోసం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంష్ యాదవ్ లు తెలిపారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

-----------------------------------

**INDIA UN TERROR**

ఐక్య రాజ్య సమితి 1267 సాంక్షన్స్ కమిటీ పర్యవేక్షణ బృందం, సమితిలోని ఇతర భాగస్వామ్య దేశాలతో భారత్ కు చెందిన సాంకేతిక బృందం ఈ రోజు న్యూయార్క్ లో సమావేశమవుతుంది. ఈ బృందం ఐక్య రాజ్య సమితిలోని కౌంటర్ టెర్రరిజం

కమిటీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయం కూడా సందర్శిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

-----------------------------

**CCPA - PAK FLAG**

పాకిస్తాన్ జెండాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలపై అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, యూబై ఇండియా, Etsy, ఫ్లాగ్ కంపెనీ, ఫ్లాగ్ కార్పొరేషన్‌లకు కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ నోటీసులు జారీ చేసింది. ఇటువంటి సభ్యతలేని చర్యలను సహించబోమని, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు అటువంటి కంటెంట్ మొత్తాన్ని వెంటనే తొలగించి జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలని ఆదేశించామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**PARAS** **MP-I** **15.05.2025**

**MORN. PM-NAXALISM**

Prime Minister Narendra Modi has said, government is fully committed to establishing peace in Naxal-affected areas and connecting them with the mainstream of development. Sharing Union Home Minister Amit Shah's social media post last night after the successful anti-Maoist operation operation on the Chhattisgarh-Telangana border, the Prime Minister stated that the success of the security forces shows that the campaign towards rooting out Naxalism is moving in the right direction.

Mr. Shah yesterday said that the security forces have eliminated 31 notorious Naxals in a massive operation against Naxalism, conducted on the Kurraguttalu Hills (KGH) on the Chhattisgarh-Telangana border. He termed this operation as a historic success in the resolve to make India Naxal-free by 31st March next year. The Home Minister said, this largest anti-Naxal operation was successfully completed by the security forces in just 21 days. Mr Shah said, despite harsh weather and the challenging hilly terrain, the country's brave CRPF, Special Task Force, and DRG jawans faced the Naxals with unmatched courage and valor. He said, the government is committed to eradicating Naxalism from its root.

Earlier, in a press conference held in Bijapur yesterday, Central Reserve Police Force-CRPF Director General Gyanendra Pratap Singh, Chhattisgarh Director General of Police Arun Dev Gautam and Bijapur Superintendent of Police Jitendra Kumar Yadav said, this operation lasted for twenty one days on Karregutta hill situated on the Telangana border in Bijapur district of the state. <><><>

CB/0659

**DAVID VANCE**

India's Operation Sindoor is being widely praised as a decisive military success by international experts. British political commentator and writer David Vance voiced strong support for the operation, calling it long overdue and a necessary step. He echoed his earlier comments from a 2018 United Nations address, where he described Pakistan as a failed state and a terrorist incubator.

**[(null) - 0815- DAVID VANCE-OP.SINDOOR - ]**

**<><><>**

**PARAS** **MP-I**

**15.05.2025**

**CCPA - PAK FLAG**

Central Consumer Protection Authority has issued notices to Amazon India, Flipkart, Ubuy India, Etsy, the Flag Company and the Flag Corporation over the sale of Pakistani flags and related merchandise. In a social media post, Union Consumer Affairs Minister Pralhad Joshi said, such insensitivity will not be tolerated. He said, E-commerce platforms have been directed to immediately remove all such content and adhere to National laws.

**<><>RAHISUDDIEN/DIPENDRA/0704**

**PARAS MP-I**
**15.05.2025**
**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has forecast moderate to heavy rainfall over East, West, Central and Northeast regions of the country during the next 2-3 days. IMD said, light to moderate rainfall is expected in Punjab, Haryana, Uttarakhand, Rajasthan, Konkan, Goa, Maharashtra, Andaman and Nicobar Islands till 17th May.

The weather agency also forecast heavy rainfall over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura today. The rainfall is also expected in Maharashtra, Tamilnadu Puducherry, Karaikal, Karnataka, Kerala, Andaman, Nicobar Islands, Sub-Himalayan West Bengal and Sikkim during the next 2 days.

IMD said that heat wave conditions are very likely over Uttar Pradesh and Rajasthan during the next 2 days. It said that hot and humid weather is also likely to prevail over Gangetic West Bengal, Jharkhand, Tamilnadu Puducherry and Karaikal, Coastal Andhra Pradesh and Yanam today, and in Bihar and Odisha tomorrow.

Meanwhile, in the national capital Delhi, IMD forecast strong surface winds during the day time today.

**<><>RAHISUDDIEN/0738**

**PARAS :: AARTI MP-I**
**15.05.2025**
**J&K- ENCOUNTER**

In Jammu and Kashmir, an encounter has broken out between

terrorists and security forces at Nader in Tral area of Awantipora in Pulwama district early this morning.

A police spokesperson in a social media post said, J&K Police Police and other security agencies are on the job. Details are awaited.

**TARIQ RATHER, SRINAGAR, PATNA, MAIL, 0702**

**PARAS MP-II 15.05.2025**

**BALOCHISTAN - INDEPNDENCE**

Baloch nationalist leaders have declared independence from Pakistan, citing decades of violence, enforced disappearances, and human rights violations in the region. Social media was flooded with images of Balochistan's proposed national flag and maps of an independent Baloch state, as 'Republic of Balochistan' trended widely across platforms. Prominent Baloch activist and writer Mir Yar Baloch said that people across Pakistan-occupied Balochistan have taken to the streets, voicing their demand for independence with mass protests and declaring that "Balochistan is not Pakistan." In a social media post, Mr. Mir urged the international community and the United Nations, to recognize the "Democratic Republic of Balochistan" as a sovereign state. A report:

**( V/C - VISHNU BALOCH)**

***The Baloch independence movement has deep historical roots, tracing back to 1947, when the princely state of Kalat briefly declared independence following the partition of British India. In 1948, it was forcibly annexed by Pakistan, a move that Baloch nationalists have never accepted. Activists, including Mir Yar Baloch, argue that the region's vast natural resources, particularly gas and minerals, have been exploited by Islamabad, while the local population remains marginalized. Today, Balochistan remains Pakistan's poorest and least developed province. "VISHNU PS, AKSHVANI NEWS, DELHI.***

**<><><> VISHNU/NET/0726 HRS**

**SANT :: NIR DP-I**

**15.05.2025**

**REV. RAJNATH- J&K VISIT**

Defence Minister Rajnath Singh has arrived in Srinagar today as part of his Jammu and Kashmir visit. He will take stock of the situation in J&K following Operation Sindoor launched on May 7.

Defence sources said he is accompanied by several senior officials from the Ministry.

Rajnath Singh is also visiting Army’s 15 Corps headquarters in Srinagar where he will be briefed about all aspects of operational preparedness and developments in the wake of Operational Sindoor.

Defence Minister will also meet and interact with Army soldiers and commend them for the success of Operation Sindoor against Pakistan.

**<><>TARIQ RATHER, SRINAGAR,MAIL, 1150 HRS**